క్లుప్తంగా

క్రీడా పోటీల్లో ప్రతిభ



ఎస్పీ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న హోంగార్డు ఆనంద్

రొద్దం: హోంగార్డు 61వ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో రొద్దం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కె.ఆనంద్ ప్రతిభ చూపారు. 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్ పోటీల్లో గెలుపొంది ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా బహుతులు అందుకున్నట్లు వివరించారు. హోంగార్డును ఎస్‌ఐ, స్థానిక పోలీసులు అభినందించారు.

సజావుగా సామాజిక తనిఖీ సమావేశం



మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారి నాగేశ్వర్ రావు

పెనుకొండ రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యలయంలో బుధవారం సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం సజావుగా సాగింది. ఈ సందర్భంగా ఏపీఓ జయమ్మ మాట్లాడుతూ 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ ఆధ్వర్యంలో రూ. 6,41,25,467 నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ నెల 7 నుంచి 18 వరకూ పంచాయతీల వారీగా తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక బృందం సభ్యులు కాంతయ్య, యువరాజు, విజిలెన్స్ అధికారి నాగేశ్వర రావు, ఎంపీడీఓ శివశంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ



ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

రొద్దం: మండల పరిధిలోని నల్లూరు గ్రామ సమీపంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి పనులను బుధవారం ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ తనిఖీ చేశారు. కూలీల సంఖ్య, మస్టర్ పరిశీలించారు. పనులు నాణ్యతగా ఉంటేనే ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందన్నారు.

ఆలయానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న మంజునాథ్

లేపాక్షి: మండల పరిధిలోని శిరివరం ఎస్సీ కాలనీలో వెలిసిన సత్యమ్మ దేవాలయ అభివృద్ధికి మైదుగోళం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మంజునాథ్ రూ.40 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. బుధవారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం విరాళం అందజేశారు. దాతకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రేపు చింత ఫలసాయం వేలం

చిలమత్తూరు: ఈనెల 8న చిలమత్తూరు పంచాయతీ పరిధిలో చింత ఫలసాయం పొందేందుకు వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి మధుసూదన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.10 వేల ధరావత్తు చెల్లించాలన్నారు.

'కాడు గొల్లలకు వ్యతిరేకం కాను'



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పూర్ణిమా శ్రీనివాస్

పావగడ: ఎస్టీ రిజర్వేషన్ కు పోరాడుతున్న కాడు గొల్లల సామాజిక వర్గానికి తాను వ్యతిరేకం కాదని హిరియూరు మాజీ ఎమ్మెల్యే పూర్ణిమా శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాయంలో బుధవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తనకు అన్ని సామాజిక వర్గాల శ్రేయస్సే ముఖ్యమన్నారు. ఆగ్నేయ ఉపాధ్యాయ క్షేత్రం ఎమ్మెల్సీగా తన భర్త శ్రీనివాస్ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారని, తన భర్తను గెలిపించాలని పావగడ కు చెందిన ఓటర్లను అభ్యర్థించారు. ఆడిన మాట తప్పని సీఎం సిద్ధరామయ్య ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నారన్నారు. స్థానిక తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడు ముగదాళబెట్ట నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు బీఆర్ అంబేడ్కర్



మడకశిరలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురంలో నివాళులర్పిస్తున్న సమన్వయకర్త టీఎన్.దీపిక

మడకశిర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్ని వర్గాల నాయకుడని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఆయన బుధవారం బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణమూర్తి, పుట్టకామప్ప, నాగేంద్ర, అక్రమ్, రామకృష్ణ, నాగరాజగౌడ్, విక్రమ్, మధు, మంజునాథ్, అన్సర్, సతీష్, ఫక్రుద్దీన్, అంజలి, సురంగల శ్రీనివాసులు, సత్యనారాయణ, జమ్మానిపల్లి మూర్తి, నాగభూషణరెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా యూటీఎఫ్ నాయకులు భూతన్న, జోగప్ప, నరసింహప్ప, శ్రీనివాసులు, నరసింహమూర్తి, సుదర్శన్, అంజప్ప, దత్తు, వేద, కదురన్న, తిమ్మరాయప్ప, మురళి తదితరులు కూడా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

లేపాక్షి: మండల పరిధిలోని శిరివరం సచివాలయంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. బీఆర్ అంబేడ్కర్ భారతదేశానికి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు మంజునాథ్, బాలు, జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శంకరప్ప, మంజునాథ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

పెనుకొండ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం గొప్పదన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఫరూఖ్, రామ్మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, శేషాద్రి, రామాంజినేయులు, గణప్ప, భాస్కర్ నాయక్, నాయకులు కొండలరాయుడు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. – దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఎన్ మూర్తి, పెద్దన్న, రామాంజినేయులు, బీజేపీ నాయకులు రామకృష్ణ, అమృత యాదవ్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురంలో..

హిందూపురం: మున్సిపల్ ఆఫీసు బైపాస్ రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ పౌరులకు సమాన హక్కులు కల్పించారని సమన్వయకర్త దీపిక, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున, మణి, రహమత్‌బీ, నాగేంద్రమ్మ, రోషన్, నాయకులు ఆర్‌కె.ఖలీల్, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్‌లో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఆఫీసులో జరిగిన కార్యక్రమలంఓ చైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: డా. బీఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రఓంలో గ్రంథాలయాధికారి మల్లికార్జున, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలో ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు చలపతి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా సూగూరు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, చంద్ర, శివన్న, శంకరప్ప, కిష్టప్ప, నరేష్, శ్రీనివాసులు, పార్వతమ్మ, నాగమణి, జయప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడిబండ: ఎంపీడీఓ కార్యలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. ఎంపీడీఓ రామారావు అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఈఓఆర్డీ నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: పట్టణంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు రత్నగిరి రోడ్డులోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు మోతిరామ్‌నాయక్, మార్కెట్ యార్డు, సింగల్‌విండో డైరెక్టర్లు శ్రీనివాసులు, తిప్పేమల్లప్ప, సచివాలయ కన్వీనర్ బసవరాజు, నాయకులు మంజునాథ్, హనుమంతరాయప్ప, దేవాదాస్, శ్రీరామప్ప, మహంతేష్ తదితరులు పాల్గొన్నారు.

పావగడ: భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేడ్కర్ తత్త్వ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని స్థానిక ఉప తహసీల్దార్ నరసింహమూర్తి తెలిపారు. స్థానిక తాలూకా కార్యాలయంలో బుధవారం అధికారికంగా నిర్వహించిన అంబేడ్కర్ వర్ధంతిలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

పరిగిలో..

పరిగి: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతి వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పరిగి మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ లింగమ్మ, ఎస్సీ సెల్ నాయకులు శివశంకర్, శంకరప్ప, రామాంజి, మాజీ ఎంపీపీ గోవిందప్ప, రవూఫ్ తదితరులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దారు సౌజన్యలక్ష్మీ తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ లక్ష్మీనరసింహ, సీనియర్ అసిస్టెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమరాపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం అంబేడ్కర్ చిత్రపటం వద్ద ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ మునిస్వామి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ క్రిష్టమూర్తి తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి మండలం శిరివరం సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



పెనుకొండలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పరిగిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

దివ్యాంగుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



లేపాక్షిలో ర్యాలీ నిర్వహిస్తున్న వికలాంగులు

మడకశిర: దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలో బుధవారం షిర్డీసాయి దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులు వారి తల్లిదండ్రులతో కలిసి వైఎస్సార్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్నింటిలో రాణించాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. విశ్రాంత డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్డీటీ ఆర్డీ మల్లికార్జున, టీమ్ లీడర్ అనుసూయమ్మ, గ్రూప్ ఆర్గనైజర్ అక్కమ్మ, వైకేపీ సీసీ హనుమంతరెడ్డి, దివ్యాంగుల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏటీఎల్ ఓబులేష్ తదిదరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

లేపాక్షి: స్థానిక ఆర్డీటీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం వీరభద్రస్వామి వికలాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకున్నారు. కమ్యూనిటీ హాల్ నుంచి బస్టాండ్ వరకూ భారీ ర్యాలీ చేపట్టారు. ఆర్డీటీ సెక్టార్ టీం లీడర్ అనసూయమ్మ మాట్లాడుతూ.. సకలాంగులతో పాటు దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులందరినీ సంఘాల్లో చేర్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది గంగన్న, నారాయణప్ప, సంఘం నాయకులు వీరేష్, శశికళ, రాజేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: సమాజంలో ఇతరులతో సమానంగా దివ్యాంగులు ఎదగాలని ఎంఈఓ శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం రొళ్ల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్నారు. అంతకుముందు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కేంద్రం సభ్యులు శిరీష్, నరేష్, ఏటీఎల్ ఓబులేసు, ఉపాధ్యాయుడు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో పేదలందరికీ లబ్ధి

- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్



గోరంట్ల మండలం మల్లాపల్లిలో.. పథకాలను వివరిస్తున్న నాయకులు



లేపాక్షి మండలం శిరివరంలో బోర్డు ఆవిష్కరణ

గోరంట్ల: మండలంలోని మల్లాపల్లిలో సర్పంచ్ శివానంద, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్' జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని శిరివరం సచివాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. నాలుగున్నరేళ్లలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించాలని సచివాలయ, వైఎస్సార్‌సీపీ నాయకులు సూచించారు. అనంతరం పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పన్న, నాయకులు బాలు, జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శంకరప్ప, మంజునాథ్, నాగరాజు, గోపాల్ రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. బుధవారం మేళాపురంలో 34వ వార్డు కౌన్సిలర్ నాగమణి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరించారు. నాలున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వార్డులో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పథకాల బోర్డును ఆవిష్కరించరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ,ఆసీఫ్‌వుల్లా నాగేంద్రబాబు, జయప్ప, మల్లికార్జున, రామచంద్ర, రోషన్, షాజియా, పట్టణ ఏబ్లాక్ కన్వీనర్ సాధిక్, నాయకులు నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం 34వ వార్డులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

నిష్పక్షపాతంగా కులగణన చేపట్టాలి



మాట్లాడుతున్న డీపీఓ విజయకుమార్‌రెడ్డి

గోరంట్ల: అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం కులగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి (జిల్లా పంచాయతీ అధికారి) విజయకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన సర్పంచులు, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. దాదాపు 9 దశాబ్దాల తర్వాత అట్టడుగు వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా, మరింత లబ్ధి చేకూర్చడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఈనెల 15 లోపు పంచాయతీల్లో కులగణన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్, తహసీల్దార్ రంగనాయకులు, మండల విద్యాశాఖ అధికారులు జాన్‌రెడ్డప్ప, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై అపోహలు వీడండి

చిలమత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై ప్రజలు అపోహలు వీడాలని ఎంపీడీఓ నరేష్ కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సర్వే చేస్తున్నామనానరు. ఇది కేవలం సమాచారం కోసమే అని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన సర్వే

అగళి: కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని అధికారులు సిబ్బందికి సూచించారు. బుధవారం కుల గణనపై ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలతో కుల గణనపై ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాం జరిగంది. నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. కుల గణనతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర కుంచిటి వక్కలింగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీడీఓ రవిప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, తహసీల్దార్ జామనుల్లాఖాన్, ఎంపీపీ రేణుక, సర్పంచ్ లక్ష్మమ్మ, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలో కుల గణన పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ మునిస్వామి, ఎంపీపీ ఈరన్న సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి కులాల వారీగా వివరాలు సేకరించాలన్నారు. ఈఓఆర్డీ నాగముని, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం



ద్రవ జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మడకశిరరూరల్: ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన అవసరమని ప్రకృతి వ్యవసాయ కో–ఆర్డినేటర్ రమేష్ తెలిపారు. బుధవారం నీలకంఠాపురంలో ప్రకృతి వ్యవసాయంపై మండల సమాఖ్య సభ్యులు, వీఓ సంఘం సభ్యులకు ,యానిమేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు మోహన్‌దాస్ ప్రకృతి వ్యసాయం ద్వారా సాగు చేసిన ఏటీఎం మోడల్, మహిళా రైతు సాగు చేసిన వివిధ పంటలను క్షేత్రస్థాయిలో మహిళలకు చూపించారు. అనంతరం ఘన,ద్రవ, బీజామృతం తయారీ విధానాన్ని వారి సమక్షంలో తయారు చేయించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను ఎలా సాగు చేయాలని పంటలో సాగు చేయాలో వివరించారు. ఈ పద్ధతుల ద్వారా పంట సాగు చేసి రైతులు ఇప్పటికే మంచి లాభాలు పొందారని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

హిందూపురం: పట్టణంలోని 32వ వార్డుకు చెందిన షబ్బీర్ (38) క్యాన్సర్‌తో మృతి చెందాడు. బుధవారం వైఎస్సార్‌బీమా పథకం కింద మృతుడి కుటుంబానికి రూ.10 వేల తక్షణసాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్‌రెష్మాభాను, సచివాలయ కార్యదర్శి రాజు, వలంటీర్ సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు బాబు, ముస్తఫా, షానూ, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

గోరంట్ల: పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శృతి సూచించారు. మండల పరిధిలోని పట్టగుండ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు బుధవారం గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన పిల్లలకు మందులు అందజేశారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శృతి సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎంపీపీ ఈరన్న

అమరాపురం: మడకశిరలో గురువారం నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దామని ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పేర్కొన్నారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. బస్సుయాత్రకు మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. జేసీఎస్ ఇంచార్జీ శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పైరిత్రియం మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా పేర్కొన్నారు. బుధవారం తురుకువాండ్లపల్లిలో మురుగు గుంతలను శుభ్రం చేయించారు. ఇంటింటికీ పైరిత్రియం మందును పిచికారీ చేయించారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శి రమ

అమరాపురం: స్థానిక గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. పాఠకులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె సిబ్బందికి సూచించారు. గ్రంథాలయ ధికారి ఇబ్రహీం ఉన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'తో నైపుణ్యాభివృద్ధి



క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

పరిగి: యువత, ఉత్సాహవంతులైన ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వక్తలు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం స్పోర్ట్స్ కిట్లను పంచాయతీ కార్యదర్శులకు అందించారు. ఎంపీడీఓ సరస్వతి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, ఎంపీపీ సవిత, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, ఈఓఆర్డీ శ్రీధర్, సెక్రెటరీలు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

తనకల్లు: మండల పరిధిలోని గోళ్లవారిపల్లిలో సుభాషిని అనే యువతి విష ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్రామానికి చెందిన మంగమ్మ, వెంకటరమణ కుమార్తె అయిన సుభాషిని ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటోంది. బుధవారం తల్లి మంగమ్మతో కలిసి బట్టలు ఉతకడానికి వెళ్లింది. ఇంటి కి వచ్చిన తరువాత తల్లి బయట బట్టలు ఆరవేస్తుండగా ఎం జరిగిందో తెలియదు కాని సుభాషిని ఇంట్లో ఉన్న విషద్రావకం తాగి అపస్మారకస్థితిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు సుభాషినిని చికిత్స కోసం హుటాహుటీనా తనకల్లు 30 పడకల ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

అంగన్‌వాడీ వర్కర్ల నిరసన

గోరంట్ల: మండలకేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలకు జీతాలు పెంచడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.